ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 02.09.2026 సమయం:13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. జన ఆకాంక్షలు కేంద్రంగా , త్యాగాలు, ఆశయాలను ఇంధనంగా చేసుకుని తమ ప్రభుత్వ వెయ్యి రోజుల ప్రజా ప్రస్థానం సాగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని విడుదల చేశారు.

2. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై 'ఛార్జ్ షీట్'నువిడుదల చేశారు.

3. పరకాల అమరధామం స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనపై రాజీలేని పోరాటం సాగిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు.

4. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు బలహీనంగా కదులుతున్నాయని , 20 జిల్లాల్లో వర్షపాత లోటు కొనసాగుతోందని వాతావరణ కేంద్రం తెలియజేసింది.

---

**రేవంత్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావోద్వేగపూరిత సందేశాన్ని విడుదల చేశారు. జన ఆకాంక్షలు కేంద్రంగా , త్యాగాల ఆశయాలను ఇంధనంగా చేసుకుని ఈ వెయ్యి రోజుల ప్రజా ప్రస్థానం సాగిందని పేర్కొన్నారు. పేదల అవసరాలు , ఆత్మగౌరవాన్ని మేళవించి సంక్షేమాన్ని, రాష్ట్ర భవితను, యువత ఉపాధిని మేళవించి అభివృద్ధిని, సకల వర్గాల సామాజిక న్యాయం , సమాన అవకాశాలను మేళవించి పాలనను సాగిస్తున్నామని తెలిపారు.

డెస్క్

**రేవంత్ రాజ్ నాథ్**

తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్- 2026కు హాజరుకావాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. సదస్సులో భాగంగా నిర్వహించే రక్షణ ఎక్స్ పో-2026ను ప్రారంభించాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం కోరారు. ఢిల్లీలో రక్షణ శాఖ మంత్రితో తెలంగాణ ముఖ్యమంత్రి కొద్దిసేపటి క్రితం సమావేశమయ్యారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి మరో 750 ఎకరాలు సేకరిస్తామని, దేవరకద్రలో డీఆర్‌డీఎల్ ప్రాజెక్టుకు అవసరమైన 416 ఎకరాలకు పైగా భూమికి ఏడాదికి కేవలం ఒక రూపాయల లీజుపై 33 ఏళ్లకు కేటాయిస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

డెస్క్

**కేటీఆర్: చార్జిషీట్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ వైఫల్యాలపై 'ఛార్జ్ షీట్ 'ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనలో ఎటుచూసినా విధ్వంసం , వికృతమే కనిపిస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి చేయకున్నా 4.50 లక్షల కోట్లు అప్పులు చేసిందన్నారు. కేసీఆర్ తెలంగాణను దేశానికి అన్నపూర్ణగా మారిస్తే.. కాంగ్రెస్ నాశనం చేసిందని విమర్శించారు.

బైట్ ... కేటీఆర్

డెస్క్

**బీజేపీ**

పరకాల అమరధామం స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనపై రాజీలేని పోరాటం సాగిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. పరకాల అమరవీరులకు నివాళులర్పించేందుకు వెళ్తూ మార్గమధ్యంలో భువనగిరిలో బీజేపీ శ్రేణులతో కలిసి ఆయన అల్పాహార సమావేశంలో పాల్గొన్నారు. భువనగిరి జిల్లా బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసినప్పుడు తమ కార్యకర్తలు యోధుల్లా నిలబడ్డారని , గాయాలైనా వెనక్కి తగ్గలేదని కొనియాడారు. అరెస్టై బెయిల్‌పై విడుదలైన కార్యకర్తలను

పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ దాడులను తీవ్రంగా ఖండించారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

డెస్క్

**భట్టి**

క్రిటికల్ మినరల్స్ పరిశోధన రంగంలో మోనాష్ యూనివర్సిటీ, ఐఐటీ హైదరాబాద్, సింగరేణి సంయుక్తంగా ఖనిజ అన్వేషణ , అధునాతన సాంకేతికతలపై దీర్ఘకాలిక పరిశోధన భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేయనున్నాయి. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిన్న మోనాష్ యూనివర్సిటీ డీన్ , ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. తెలంగాణ కేవలం క్రిటికల్ మినరల్స్ కు వినియోగదారుగా ఉండకుండా, ఈ రంగంలో కీలక భాగస్వామిగా ఎదగాలని ఆకాంక్షించారు. పరిశోధనను వాణిజ్య స్థాయిలో విస్తరించే సాంకేతికతల దిశగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

డెస్క్

**ఆర్టీసీ**

ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా రవాణా శాఖ, ఆర్టీసీ సాధించిన ప్రగతిని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. బస్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ , మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటి వరకు 347.36 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించి 12 వేల 167 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారని

తెలిపారు. దేశంలోనే తొలిసారిగా 600 బస్సులకు మహిళలను యజమానులుగా చేశామని, 2 వేల 932 కొత్త బస్సులు కొనుగోలు చేశామని  చెప్పారు.

డెస్క్

**పొంగులేటి**

నిషేధిత భూముల జాబితా సమస్యలను పరిష్కరించాక కూడా ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆరోపణలు చేయడం పట్ల రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో జరిగే శాసనసభ సమావేశాల్లో 22ఏ భూముల విషయంలో వాస్తవాలేంటో ప్రజలకు చెబుతామన్నారు. సమగ్ర సర్వే ద్వారా గ్రామాల్లో ఆబాదీ  ,  పట్టా,  ప్రభుత్వ భూముల సమస్యలన్నీ పరిష్కారం అవుతున్నాయని,  ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని గ్రహించిన ప్రతిపక్షాలు నిషేధిత జాబితా పేరుతో మైండ్‌గేమ్ ప్రారంభించాయన్నారు.

డెస్క్

**రేవంత్ వైఎస్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అభివృద్ధి    ,  సంక్షేమ కార్యక్రమాలతో తనదైన ముద్ర వేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నేత వైఎస్సార్ అని సీఎం కొనియాడారు. కార్యక్రమంలో

మంత్రి వివేక్ వెంకటస్వామి , ఎంపీలు డాక్టర్ మల్లు రవి , సురేశ్ షెట్కార్, పోరిక బలరాం నాయక్, ఎం.అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

డెస్క్

**మంత్రులు వైఎస్**

వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ పంజాగుట్టలోని ఆయన విగ్రహానికి మంత్రులు పొన్నం ప్రభాకర్ , వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పాటు కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలు , రైతులు, మహిళలు, విద్యార్థుల సంక్షేమానికి వైఎస్సార్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తెచ్చాయని మంత్రులు గుర్తు చేసుకున్నారు.

డెస్క్

**సీతక్క**

ములుగులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మంత్రి సీతక్క నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ...

సౌండ్ బైట్ ... మంత్రి సీతక్క

పిటిసి, ములుగు

**ఆది శ్రీనివాస్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధనకు కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో వైఎస్ 17వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పిటిసి, సిరిసిల్ల

**వాతావరణం**

రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు బలహీనంగా కదులుతున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. హైదరాబాద్‌లో సాధారణం కంటే 188 శాతం అధికంగా 8.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. రాష్ట్ర వ్యాప్తంగా సాధారణం కంటే 87 శాతం తక్కువ వర్షపాతం నమోదయ్యింది. 20 జిల్లాల్లో వర్షపాత లోటు కొనసాగుతోంది.

పీఎన్

**ఏర్పాట్లు**

నల్లగొండ జిల్లా నకిరేకల్లో ఈనెల 5వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్ వేముల వీరేశం అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ , ఎస్పీలతో కలిసి కొత్తగా నిర్మించిన 100 పడకల ఆస్పత్రితో పాటు బహిరంగ సభ నిర్వహించే మినీ స్టేడియం వద్ద పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ.. . సీఎం రాకతో

నియోజకవర్గంలో అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాల్లో మరింత వేగం పెరగనుందన్నారు.

పిటిసి, నల్గొండ

**పథకాలు**

ప్రభుత్వ పథకాల అమలును వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య అధికారులను ఆదేశించారు. మాదారం , బోయపల్లి గ్రామపంచాయతీల్లో ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీ, విచారణ ప్రక్రియను పరిశీలించి , నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో చేయూత పింఛన్లు, వ్యక్తిగత మరుగుదొడ్లు తదితర పథకాల పురోగతిని సమీక్షించారు.

పిటిసి, మంచిర్యాల

**దర్శనం**

వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు ఆశీర్వచనం, స్వామివారి లడ్డు ప్రసాదం అందజేశారు.

పిటిసి, సిరిసిల్ల

**బీఆర్ఎస్**

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యిరోజుల్లో ప్రజలకు ఏమీ చేయలేదంటూ.. కరీంనగర్ జిల్లాలో బి ఆర్ ఎస్ నాయకులు నిరసన చేపట్టారు. కరీంనగర్ లో మాజీ మంత్రి గంగుల కమలాకర్, హుజురాబాద్ లో పాడి కౌశిక్ రెడ్డి , చొప్పదండి లో సుంకే రవి శంకర్,  మానకొండూరులో రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

పిటిసి, కరీంనగర్

**నిరసనలు**

ఆసిఫాబాద్ జిల్లాలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై ప్రతిపక్ష పార్టీలైన బిఆర్ఎస్ , బిజెపిలు నిరసనలు తెలుపుతున్నాయి. బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల సంబరాలు నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ ... రాష్ట్రంలో పాలన అధ్వానంగా సాగుతోందన్నారు.

పిటిసి, ఆసిఫాబాద్

**బీఆర్ఎస్ నిరసనలు**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలు ప్రాంతాల్లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన వైఫల్యాలను నిరసిస్తూ  భారీర్యాలీలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తు చేసే విధంగా భారీ ఫ్లెక్సీల తో ర్యాలీలు నిర్వహిస్తున్నారు.

పిటిసి, సిరిసిల్ల

**క్రీడా పోటీలు**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం నిర్వహించనున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీలకు జిల్లా స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల యువజన , క్రీడల అధికారులు హనుమంతరెడ్డి , అశ్వాక్ అహ్మద్ వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. 19 క్రీడాంశాల్లో ఎంపికలు ఉంటాయని. ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులు అన్నారు.

పిటిసి, మంచిర్యాల/ఆసిఫాబాద్

**క్రీడలు**

క్రీడలతో శారీరక దృఢ త్వం , మానసిక ఉల్లాసం, కలుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన , క్రీడల అధికారి అజ్మీర రాందాస్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలో ఎస్జీఎఫ్ క్రీడాపోటీలను ప్రారంభించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు.

పిటిసి, సిరిసిల్ల

**ఉద్యోగాలు**

తెలంగాణ ఓవర్సీస్ మ్యాస్ పవర్ కంపెనీ లిమిటెడ్ జర్మనీలో ఫిజియోథెరపిస్ట్ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధి కల్పన

అధికారి ముప్పిడి రజనీ కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. అనుభవం ఉన్న 43 ఏళ్లలోపు అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని , జర్మన్ భాషపై పట్టు ఉండాలన్నారు. కొత్త వారు దరఖాస్తులు చేసుకుంటే.. జర్మన్ భాషపై శిక్షణ ఇస్తారన్నారు.

పిటిసి, మంచిర్యాల

**పన్నులు**

ఆస్తిపన్నుతో పాటు నీటి పన్ను బకాయిలను కూడా మార్చి 31లోగా పూర్తిగా వసూలు చేయాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న అధికారులను ఆదేశించారు. పన్నుల వసూళ్లు ఆశించిన స్థాయిలో లేకపోవడంపై కమిషనర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈరోజు నిర్వహించిన సమీక్షలో... నిర్దేశిత లక్ష్యాలను సాధించడంలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నగర ప్రజలు ఆస్తిపన్ను , నీటి పన్నులను సకాలంలో చెల్లించి బల్దియా అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

పిటిసి, వరంగల్

**నిషేధాజ్ఞలు**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం , డీజే సౌండ్స్ వినియోగం , అనుమతి లేని డ్రోన్లపై నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. అక్టోబర్ 1 వరకు నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. డీజేల

వినియోగానికి, ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలకు అనుమతి తీసుకోవాలని సూచించారు.

పిటిసి, మంచిర్యాల